క్లుప్తంగా

బీజేపీ జెండా ఎగురవేస్తాం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ రెడ్డి



శంకర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన నాయకులు

పహాడీషరీఫ్: చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని పహాడీషరీఫ్ గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ హయాంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరిగినందునే, ఆయా వర్గాలు ప్రస్తుతం బీజేపీలో చేరేందుకు సుముఖతతో ఉన్నాయన్నారు. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఖాజాఖాన్, గోలిరాజు, ప్రదీప్‌గౌడ్, జ్ఞానేశ్వర్, అజీజ్, హసన్, కృష్ణ తదితరులున్నారు.

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



జయేందర్‌ముదిరాజ్ దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కందుకూరు: మండల పరిధిలోని దాసర్లపల్లిలో ఆ గ్రామానికి చెందిన కుర్నమోని జయేందర్ ముదిరాజ్ సొంత నిధులతో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి సంకల్పించారు. ఈ మేరకు వేద పండితుడు రేవెళ్ల రాజుశర్మ సమక్షంలో బుధవారం సాయంత్రం దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జయేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయం తరహాలో ఇక్కడ నిర్మాణాన్ని పూర్తి చేసి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో లింగంముదిరాజ్, రాములుముదిరాజ్, సురేందర్‌ముదిరాజ్, తిరుపతిముదిరాజ్, రంగయ్య ముదిరాజ్, యాదయ్యముదిరాజ్, శేఖర్‌ముదిరాజ్, నర్సింహాముదిరాజ్, దశరథముదిరాజ్, క్రిష్ణయ్యముదిరాజ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో)... టమాటా 19, వంకాయ 23, బెండ 35, పచ్చి మిర్చి 50, కాకర 32, బీర 35, క్యాబేజీ 17, ఫ్రెంచి బీన్స్ 85, క్యారెట్ 35, దొండ 28–33, చిక్కుడు 55, గోకర 35, బీట్‌రూట్ 19, క్యాప్సికం 47, ఆలు 33, దోస 15, సొర 9, పొట్ల 18, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 35. గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరం

చైతన్యపురి: భక్తుల శ్రేయస్సు కోసం దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మలక్‌పేట యశోద ఆసుపత్రి సౌజన్యంతో మే నెలలో ప్రతి గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. మొదటి గురువారం కార్డియాలజీ, జనరల్ వైద్య సేవలు, 2వ గురువారం ఆర్థోపెడిక్, జనరల్, 3వ గురువారం గైనకాలజీ, జనరల్ నాలుగో గురువారం కార్డియాలజీ, జనరల్, 5వ గురువారం వైద్యులు జనరల్ పరీక్షలు చేస్తారన్నారు. వీటితో పాటు బీపీ, మధుమేహ పరీక్షలను ఉచితంగా చేస్తారని చైర్మన్ తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిద్దె తోటల పెంపకంపై అవగాహన

ఇబ్రహీంపట్నం: సేంద్రియ పద్ధతిలో మిద్దెపై తోటల పెంపకంపై ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్ విద్యార్థులు బుధవారం గృహిణులకు అవగాహన నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు ఎలా సాగు చేయాలో వివరించారు. దీనికి ఉపయోగించే ఎరువులను జీవామృత్, బిజామృత్, సంజీవక్, పంచామృత, వేపనూనె తదితర వాటిని తయారు చేసే విధానాన్ని, ఉపయోగించే పద్ధతులను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో, తక్కువ ప్రదేశంలో మిద్దె తోటల సాగుతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు రామరాజు, డాక్టర్ నాగోజి తదితరులు పాల్గొన్నారు.

శ్రమ జీవుల యాదిలో..

- ఘనంగా మేడే ఉత్సవాలు
- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన నేతలు

శ్రమ జీవుల హక్కుల సాధనలో అమరులైన యోధులను స్మరించుకుంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బుధవారం మేడే (ప్రపంచ కార్మిక దినోత్సవం)ను ఘనంగా నిర్వహించారు. వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా, రాజకీయ సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని ఎగురవేసి ఐక్యతను చాటారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.



మహేశ్వరం: సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిస్తున్న రవికుమార్

మహేశ్వరం: పెట్టుబడిదారి విధానాన్ని అంతం చేద్దామని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.దత్తు నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం, మంఖాల్ పారిశ్రామికవాడ, తుమ్మలూరు ప్లాస్టిక్ పార్కులో మేడే సందర్భంగా ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గంపై తీవ్రమైన నిర్బంధాలు, బానిసలుగా చేసే చట్టాలను తీసుకొచ్చారన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు పోరాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌గౌడ్, యాదగిరి, జోసెఫ్, సురేష్, చంద్రశేఖర్, భాస్కర్, గోపాల్, రాజు, రంగరాజు, భారతి, కల్పన, కిషోర్, బంగారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై పోరాటం

కార్మికుల హక్కుల సాధనకు సీఐటీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల రక్షణకై పెట్టుబడిదారి విధానాన్ని అంతం చేద్దామన్నారు. కార్మికుల పక్షాన సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్, వెంకటేష్, కుమార్, యాదయ్య, శ్రీశైలం ,శంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

కందుకూరు: మేడేను సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు, నేదునూరు గ్రామాల్లో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయడంలో విఫలమయిందన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో కార్మికుడికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుమార్, చందు, బాల్‌రాజ్, శేఖర్, సత్తయ్య, యాదయ్య, శ్రీరాములు, రాములు, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అఫ్జల్‌బేగ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కందుకూరు చౌరస్తాలో ఆటో ట్రాలీ యూనియర్ నాయకులతో కలిసి జెండా ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ముచ్చర్ల మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద, ఆకులమైలారంలో బిల్డింగ్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్యగౌడ్, యాదయ్య, రాజు, మహేశ్, శ్రీనివాస్, కుమార్, అంజయ్య, శ్రీను, లక్ష్మీభాయి, సత్యం, జనార్దన్, గిరీష్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో..

మేడేను పురస్కరించుకుని కందుకూరు విద్యుత్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బండారి కరుణాకర్‌మాదిగ ఆధ్వర్యంలో కందుకూరు చౌరస్తాలో కార్మికులతో కలిసి మేడేను పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో జగదీష్, పరంజ్యోతి, ప్రతాప్, అనిల్, కిరణ్, మనోజ్, రవి తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు: విద్యుత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చట్టాలు కాపాడుకోవాలి

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్‌లో సీఐటీయూ బాలాపూర్ మండల అధ్యక్షుడు దాసరి బాబు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. జిల్లెలగూడ వార్డు కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి ఆయన జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్, సూపర్‌వైజర్‌లు రంజిత్, బాలకృష్ణ, రాజిరెడ్డి, జీవన్, నాయకులు యాదగిరిచారి పాల్గొన్నారు.



మీర్‌పేట: జిల్లెలగూడ వార్డు కార్యాలయం వద్ద..



మహేశ్వరం: గేటు వద్ద బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న దత్తు నాయక్



కందుకూరు: నేదునూరులో జెండాను ఆవిష్కరించిన శ్రీనివాస్ తదితరులు

మతతత్వ పార్టీని ఓడించాలి

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జిలు నేరేళ్ల శారద, నిజాముద్దీన్



కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు

మహేశ్వరం: చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు నేరేళ్ల శారద, నిజాముద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు చేరుతున్నారన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తున్నారన్నారు. గతంలో ఎంపీగా పని చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. మతం, గుళ్లపైన రాజకీయాలు చేసే పార్టీలను చిత్తుగా ఓడించాలన్నారు. ప్రజలను గుర్తుపట్టని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో ఓడించి మోదీకి గుణపాఠం చెప్పాలన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్, బీజేపీల నుంచి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీధర్‌రెడ్డి, చంద్రయ్య, శేఖర్‌గౌడ్, జంగయ్య, లింగారెడ్డి, సురేందర్‌రెడ్డి, మహబూబ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇజ్రయేల్, కరుణాకర్‌రెడ్డి, సురేఖరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రానికి గుర్తింపు

కార్పొరేటర్ యాతం పవన్ కుమార్

పహాడీషరీఫ్: రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన బీఆర్‌ఎస్ పార్టీనే పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్ అన్నారు. మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో బుధవారం ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూ.వందల కోట్లు వెచ్చించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. జాతీయ పార్టీలను గెలిపించినట్లయితే పార్లమెంట్‌లో తెలంగాణ ఊసే ఉండదన్నారు. మన అస్తిత్వం కోసం బీఆర్‌ఎస్‌ను అత్యధిక స్థానాలలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



పహాడీషరీఫ్: మహిళను ఓటు అభ్యర్థిస్తున్న పవన్‌కుమార్‌యాదవ్

కాసానిని గెలిపించాలి

కందుకూరు: చేవెళ్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం, బేగరికంచె గ్రామాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డిలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఫార్మాసిటీకి సేకరించిన భూములను తిరిగి రైతులకే అప్పగిస్తామన్న హామీ ఏమయిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు, మాజీ సర్పంచులు జ్యోతిచంద్రశేఖర్, జంగయ్య, సరళమ్మజంగయ్య, గణేష్, నందీశ్వర్, శ్రీలతశ్రీహరి, డైరెక్టర్లు ఆనంద్, పాండు, ప్రకాష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామయ్య, యూత్ అధ్యక్షుడు కార్తీక్, నాయకులు కొండల్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, దర్శన్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, రామకృష్ణ, జైపాల్, హనుమంత్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

హుడాకాంప్లెక్స్: చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని సరూర్‌నగర్ డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అంబేడ్కర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, పంజాల అనిల్‌కుమార్ కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని ఓటర్లను కోరారు.



కందుకూరు: మీర్‌ఖాన్‌పేటలో ప్రచారం



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న అంకిరెడ్డి తదితరులు

చలివేంద్రం ఏర్పాటు

చైతన్యపురి: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని, వాటి ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు.సైన్స్ యూనివర్స్ (స్పిరిచ్యువల్) ఆధ్యాత్మిక విభాగం ధ్యాన మనోప్రస్థానం ఆధ్వర్యంలో శ్రీగురు విశ్వస్ఫూర్తి 84వ జన్మదిన ఆరాధనోత్సవాల సందర్భంగా చైతన్యపురిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇన్‌స్పెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చలివేంద్రంలో మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎస్‌ఐ గోవర్ధన్, నిర్వాహకులు ఎ.వెంకటస్వామి, నరసింహారెడ్డి ,శ్రీకృష్ణ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు

ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా పసుల లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సమావేశంలో మాజీ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేశ్‌బాబు, దామోదర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దోనాదుల మహేశ్, కోశాధికారిగా గుజ్జరి నర్సింహా, ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎంగలి బాలకృష్ణ, పీఆర్వోగా పాషా, టీమర్‌గా రాంచంద్రారెడ్డి ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ విజయం ఖాయం

- జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు: బేగంపేటలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు



చిప్పలపల్లిలో మోటార్‌కు మరమ్మతులు చేయించిన నేతలు

కందుకూరు: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయం ఖాయమయిందని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేట, తుర్కగూడ, గాజుల బురుజు తండాల్లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలం కార్యకర్తలేనన్నారు. పది రోజులు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బలరామ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌ముదిరాజ్, అమరేందర్‌రెడ్డి, నర్సింహాచారి, కృష్ణ, రాంభూపాల్‌రెడ్డి, పాండుగౌడ్, సదానంద్‌గౌడ్, సాయిలు, హన్మంత్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, అశోక్, జ్ఞానేశ్వర్‌చారి, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, కుమార్, జి.శ్రీనివాస్, పృథ్వీ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకులమైలారంలో..

కందుకూరు, మీర్‌ఖాన్‌పేట, ఆకులమైలారం గ్రామాల్లో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ విజయానికి అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాండు, జగన్, రాంరెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డి, వెంకటేష్, రవి, వినోద్‌చారి, జగదీష్, సుధాకర్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ, వెంకటేష్, సాయిలు, సురేందర్ పాల్గొన్నారు.

చిప్పలపల్లిలో..

చిప్పలపల్లిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్ పని చేయడంలేదని తెలిసి, కార్యకర్తలతో కలిసి ఆయన ఆ మోటార్‌కు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో నాయకులు పాండురంగారెడ్డి, సిద్ధేశ్వర్‌గౌడ్, జంగయ్య, అంజయ్య, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో..

కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు విస్లావత్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సార్లరావులపల్లి, పోతబండతండా, పోచమ్మగడ్డతండా, గొట్టిలగడ్డతండాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి సహకరించాలని కోరారు. టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు మల్లేష్, డైరెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ అఫ్జల్‌బేగ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాకేష్‌గౌడ్, నరసింహా, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

నీళ్లు రాక.. వెతలు తీరక

మండే ఎండలకు ప్రస్తుతం మానవాళి విలవిల్లాడుతోంది. దీనికి తోడు నీటి ఎద్దడి జత కలవడంతో ప్రజల గొంతెండుతోంది. గుక్కెడు నీటి కోసం గంపెడు పైసలు ధారపోస్తున్నారు.

- కార్పొరేషన్‌లో కాలనీవాసుల గోసలు
- పదుల సంఖ్యలో ఫిర్యాదులు
- పట్టించుకోని జలమండలి అధికారులు



మిషన్ భగీరథ ట్యాంకు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. కార్పొరేషన్‌లోని బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్, కుర్మల్‌గూడ, నాదర్‌గుల్, కమ్మగూడ, గుర్రంగూడ, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ, మామిడిపల్లి తదితర డివిజన్లలోని చాలా కాలనీలల్లో తాగునీటి కష్టాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. కొన్ని కాలనీలల్లో ఇప్పటికే వేసిన బోర్లు ఎండిపోవడంతో ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్లు కొనుగోలు చేసుకునే దుస్థితి దాపురించింది. గతంలో బోరు మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేసేవారు. మిషన్ భగీరథ పథకం రావడంతో ఇంటింటికి కృష్ణావాటర్ పేరుతో జలమండలి అధికారులు లక్షల లీటర్ల కెపాసిటి కలిగిన రిజర్వ్ ట్యాంకులు, సంపులు నిర్మించి పైప్‌లైన్లతో సరఫరా చేస్తున్నారు. దీంతో కొన్ని సంవత్సరాలుగా నీటి కష్టాలు లేకుండా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఏడాది వర్షాలు ఆశించిన మేర కురవకపోవడంతో శ్రీశైలం, సాగర్ నుంచి వచ్చే కృష్ణావాటర్ సరఫరా అంతంతమాత్రంగానే ఉండటంతో పెరిగిన జనాభాకు ఏ పక్కనా నీరు సరిపోవడం లేదు.

పది రోజులైనా సరఫరా లేదు

అల్మాస్‌గూడలోని వినాయకహిల్స్ వాటి పరిసరాల్లోని కాలనీలు నీటి కోసం పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఇప్పటికే జలమండలి అధికారులకు పదుల సంఖ్యలో ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇంతకు ముందు రోజు విడిచి రోజు కృష్ణవాటర్‌ను సరఫరా చేసే వారు ఇప్పుడు పది రోజులైన సరఫరా చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి కోసం ఇబ్బందులు పడుతున్నా బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. జలమండలితో మాకు సంబంధం లేదని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. నీటి ఎద్దడి ఉన్న చోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాల్సిన జలమండలి అధికారులు పెడ చెవిన పెట్టడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి నీటి కొరత తీవ్రంగా ఉన్న కాలనీలను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అల్లాడుతున్నారు



కార్పొరేషన్ పరిధిలోని చాలా డివిజన్లో నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. బాలాపూర్‌లో ఎస్సీ కాలనీలో తాగునీరు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు వెచ్చించి రోజు కొనుక్కోవాలంటే ఎలా? జల మండలి, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యను పరిష్కరించాలి.

– ఎర్ర మహేశ్వరి, కార్పొరేటర్ బాలాపూర్